జ్వాల
# దశ
నిజం.. నిర్భయంగా..

WWW.DASHANEWS.COM
బుధవారం
10 12 2025
సంపుటి 1 సంచిక 20
పేజీలు : 04
RNI : TGTEL/25/A4195

## చరిత్రలో ఈ రోజు



**1955: కృష్ణా నదిపై నాగార్జునసాగర్ ప్రాజెక్టు కు శంకుస్థాపన**



- 2004: కుంబ్లే టెస్ట్ క్రికెట్‌లో అత్యధిక వికెట్లు సాధించిన క్రీడాకారుడిగా గుర్తింపు
- 1878: రాజాజీగా పేరుపొందిన చక్రవర్తుల రాజగోపాలాచారి జననం (మ.1972)
- 1948: అంతర్జాతీయ మానవ హక్కుల దినోత్సవం
- 1880: విద్యావేత్త కట్టమంచి రామలింగారెడ్డి జననం (మ.1951)
- 1896: స్వీడిష్ రసాయన శాస్త్రవేత్త ఆల్‌ఫ్రెడ్ నోబెల్ మరణం (జ.1833)
- 1952: దక్షిణ భారత సినిమా నటి సుజాత జననం (మ.2011)
- 2003: తెలుగు వికీపీడియా స్వేచ్ఛా విజ్ఞాన సర్వస్వం ప్రారంభం



### కేసీఆర్ ఆరోగ్యంగా ఉన్నారు...

దశ, హైదరాబాద్:
తెలంగాణ అస్తిత్వ పరిరక్షణ కోసం ప్రజలు మరో పోరాటానికి సిద్ధం కావాల్సిన సమయం వచ్చిందని మాజీ మంత్రి, బీఆర్ఎస్ నేత హరీశ్‌రావు పిలుపునిచ్చారు.

4



### ఉప్పల్ స్టేడియం ను పరిశీలించిన మంత్రి వాకిటి శ్రీహరి.

దశ, హైదరాబాద్:
హైదరాబాద్ ఉప్పల్ రాజీవ్ గాంధీ ఇంటర్నేషనల్ క్రికెట్ స్టేడియంలో ఈ నెల 13న జరగనున్న మెస్సీతో ఫ్రెండ్లీ ఎగ్జిబిషన్మ్యట్

4



### తెలంగాణ సీఎంవో, లోక్ భ వన్ లకు బాంబు బెదిరింపు.

దశ, హైదరాబాద్:
తెలంగాణ రాష్ట్రంలో మరోసారి బాంబు బెదిరింపు కలకలం సృష్టించింది. ఈసారి ఏకంగా ముఖ్యమంత్రి కార్యాలయం (సీఎంవో)

4



## గ్లోబల్ సమ్మిట్ వేదికపై నుంచి వర్చువల్ గా తెలంగాణ తల్లి విగ్రహాల ఆవిష్కరణ

**దశ, హైదరాబాద్:**
తెలంగాణ రైజింగ్ గ్లోబల్ సమ్మిట్ వేదికపై నుంచి జిల్లాల కలెక్టరేట్లలోని తెలంగాణ తల్లి విగ్రహాలను వర్చువల్ గా ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి.ఆవిష్కరించారు.ఈ సందర్భంగా గ్లోబల్ సమ్మిట్ వేదికగా జిల్లాల్లోని కలెక్టరేట్ల పరిధిలోని తెలంగాణ తల్లి విగ్రహాలను వర్చువల్ గా విష్కరించుకోవడం సంతోషకరమన్నారు..నాలుగు కోట్ల ప్రజల అకాంక్షలను గుర్తించి యూపీఏ ప్రభుత్వం డిసెంబరు 9న తెలంగాణ ఏర్పాటును ప్రకటించింది.ప్రత్యేక తెలంగాణలో ఏర్పడిన కాంగ్రెస్ ప్రభుత్వం గతేడాది డిసెంబర్ 9 న సచివాలయంలో తెలంగాణ తల్లి విగ్రహాన్ని ఆవిష్కరించింది. ఎన్ని అడ్డంకులు, ఆటంకాలు ఎదురైనా సోనియా గాంధీ గారు తెలంగాణ ఇచ్చారు. సోనియా గాంధీ గారి జన్మదినం డిసెంబరు 9 నే... అందుకే ప్రతి ఏడాది డిసెంబర్ 9ని తెలంగాణ తల్లి ఆవిర్భావ దినోత్సవం, సోనియా గాంధీ గారి పుట్టినరోజు జరుపుకోవడం మన అందరికీ సంతోషదాయకం.డిసెంబర్ 9, 2009 న సోనియా గాంధీ నేతృత్వంలో తెలంగాణ ఏర్పాటు ప్రక్రియ ప్రారంభిస్తున్నట్లు ప్రకటించిన రోజు ఇది ఆ ప్రకటన తెలంగా ప్రజలకు సంతోషాన్ని ఇచ్చింది.. ఆత్మగౌరవాన్ని నిలబెట్టింది.అందుకే ప్రజా ప్రభుత్వంలో ఈ రోజుని తెలంగాణ తల్లి అవతరణ దినోత్సవం జరుపుకోవాలని నిర్ణయించుకున్నాం అందులో భాగంగానే గత ఏడాది సచివాలయంలో తెలంగాణ తల్లి విగ్రహాన్ని ఆవిష్కరించి పరిపాలనలో ఒక స్ఫూర్తి తీసుకొచ్చాం ఇవాళ తెలంగాణ రాష్ట్రంలోని అన్ని జిల్లా కలెక్టరేట్లలో తెలంగాణ తల్లి విగ్రహాలను ఆవిష్కరించుకున్నాం 2004 లో కరీంనగర్ గడ్డపై నుంచి తెలంగాణ రాష్ట్రాన్ని ఏర్పాటు చేస్తామని సోనియా గాంధీ మాట ఇచ్చారు ఇచ్చిన మాటకు కట్టుబడి ప్రజల ఆకాంక్షలు నెరవేర్చిన సోనియా గాంధీ జన్మదినం డిసెంబర్ 9తెలంగాణ రాష్ట్రం ఉన్నంత కాలం తెలంగాణ తల్లి అవతరణ దినోత్సవం, తెలంగాణ ప్రజల ఆకాంక్షలు నెరవేర్చిన సోనియా గాంధీ జన్మదిన ఉత్సవాలను జరుపుకుంటామన్నారు.

# తెలంగాణకు రెండో రోజు భారీగా పెట్టుబడులు

**స్వయంగా పాల్గొన్న రేవంత్ రెడ్డి.**
**మొదటి రోజు 40 ఎంవోయూలు.**
**ఒకే రోజున రూ. 2.43 లక్షల కోట్ల పెట్టుబడులకు ఒప్పందాలు.**

> “ ఫ్యూచర్ సిటీలో జరుగుతున్న తెలంగాణ గ్లోబల్ రైజింగ్ సమ్మిట్ లో పలు దిగ్గజ పారిశ్రామిక సంస్థలు పెట్టుబడులు పెడుతున్నాయి. ఎంవోయూలు చేసుకునే కార్యక్రమాల్లో సీఎం రేవంత్ రెడ్డి స్వయంగా పాల్గొంటున్నారు. తెలంగాణలో పానీయాలు, స్నాక్స్ మరియు మిఠాయి , ఇతర వినియోగదారు ఉత్పత్తుల కోసం ప్రతిపాదిత బహుళ-ఉత్పత్తి FMCG తయారీ సౌకర్యం. 1,500 కోట్ల రూపాయల పెట్టుబడితో 100 ఎకరాల భూమిలో 1000 ప్రత్యక్ష ఉద్యోగాలను సృష్టిస్తుంది.



**దశ, హైదరాబాద్:**
కేన్స్ టెక్నాలజీ ఇండియా లిమిటెడ్ ప్రస్తుత విస్తరణలో భాగంగా 1,000 కోట్లకు పైగా పెట్టుబడి పెట్టే ఎలక్ట్రానిక్స్ కాంట్రాక్ట్ తయారీ సేవలు అందిస్తుంది. అలాగే JCK ఇన్ఫ్రా ప్రాజెక్ట్స్ లిమిటెడ్ INR 9,000 కోట్ల పెట్టుబడితో డేటా సెంటర్ సౌకర్యాలు , అనుబంధ మౌలిక సదుపాయాల సేవలు, 2,000 కంటే ఎక్కువ ఉద్యోగాలను సృష్టిస్తుంది. RCT ఎనర్జీ ఇండియా ప్రైవేట్ లిమిటెడ్ తెలంగాణలో 3 దశల్లో 2,500 కోట్ల పెట్టుబడిని పెట్టేందుకు ఒప్పందం చేసుకుంది. అక్విలాన్ నెక్సస్ లిమిటెడ్.. క్లీన్ ఎనర్జీ ఆధారిత 50 MW డేటా సెంటర్ పెట్టనుంది. రిటైల్ మరియు MSE పరిశ్రమ అనుకూలీకరించిన పరిష్కార ప్రదాత కోసం ఆల్ పవర్డ్ IOT సొల్యూషన్స్ అందిస్తుంది. AGP గ్రూప్ 125 ఎకరాల భూమిలో 1 GW హైపర్‌స్కేల్

మిగతా 2వ పేజీలో



# 8550 కోట్లు ఫ్రీ బస్సు జర్నీ

**దశ, హైదరాబాద్:**
ప్రభుత్వం ప్రతిష్ఠాత్మకంగా తీసుకొచ్చిన మహాలక్ష్మి పథకానికి మంచి క్రేజ్ వచ్చింది. మహిళలకు ఉచిత ప్రయాణ సౌకర్యం రావడంతో ఉపాధి పనులు, శుభకార్యాలు, పుణ్యక్షేత్రాలు సందర్శనలు, ఆస్పత్రులకు ఎక్కువగా వెళ్లగలిగారు. మహాలక్ష్మి పథకం ద్వారా ఆర్టీసీలో మహిళలకు ప్రారంభమై ఈ రోజు తో రెండేళ్లు పూర్తయింది. రెండేళ్ల క్రితం సోనియాగాంధీ పుట్టినరోజు సందర్భంగా తెలంగాణ ప్రభుత్వం మహిళల కోసం ఉచిత బస్సు ప్రయాణం కోసం మహాలక్ష్మి పథకాన్ని ప్రారంభించింది.తెలంగాణలో కాంగ్రెస్ ప్రభుత్వం ఏర్పడిన తర్వాత అత్యంత ప్రతిష్ఠాత్మకంగా తీసుకొచ్చిన మహాలక్ష్మి పథకం మొదటగా ప్రారంభించిన స్కీం మహిళలకు ఉచిత బస్సు ప్రయాణం. ఈ పథకం ప్రారంభించి ఈరోజుతో రెండు ఏళ్ళు పూర్తయింది. ఈ పథకం ద్వారా ఇప్పటివరకు 251 కోట్ల మంది మహిళలు ఉచితంగా బస్సుల్లో ప్రయాణం చేసి.. 8459 కోట్ల విలువైన ప్రయాణాన్ని ఉచితంగా పొందగలిగారు. ఉచిత బస్సు ద్వారా కుటుంబాల మధ్య బంధుత్వాలు పెరగడంతో పాటు ఇతర అవసరాలకు మహిళలు ఆడపిల్లలు ఖర్చు లేకుండా ప్రయాణం చే య గ ల ర ని ప్రభుత్వం

మిగతా 4వ పేజీలో

## ముగిసిన మొదటి విడత పంచాయతీ ఎన్నికల ప్రచారం

**దశ, హైదరాబాద్:**తెలంగాణలో మొదటి విడత పంచాయతీ ఎన్నికల ప్రచారం ముగిసింది. గురువారం ఉదయం 7 గంటల నుంచి మధ్యాహ్నం ఒంటి గంట వరకు పోలింగ్ జరగనుంది. మొదటి విడతలో 189 మండలాలు, 4,235 గ్రామ పంచాయతీలకు గాను 56 లక్షల 19వేల 430 మంది ఓటర్లు తమఓటు హక్కు వినియోగించుకోనున్నారు. అందులో 27 లక్షల 41 వేల 70 పురుష ఓటర్లు, 28 లక్షల 78 వేల 159 మంది మహిళా ఓటర్లు.. 201 ఇతర ఓటర్లు వున్నారు. మొదటి విడతలో 37వేల 562 పోలింగ్ కేంద్రాలు వున్నాయి. అదే రోజు మధ్యాహ్నం




కౌంటింగ్, అనంతరం ఫలితాలు ప్రకటిస్తారు. మంగళవారం సాయంత్రం 6 గంటల నుంచి ఎల్లుండి సాయింత్రం 6 గంటల వరకు మద్యం దుకాణాలు, బెల్ట్ షాపులు బంద్అయ్యాయి. మొదటి విడతలో 395 గ్రామ పంచాయతీలు ఏకగ్రీవం అయ్యాయి..

## సీఎం రేవంత్ కాన్వాయ్‌కు తప్పిన పెను ప్రమాదం

**దశ, హైదరాబాద్:**
హైదరాబాద్ ఓఆర్ ఆర్‌పై పేలిన జామర్ వాహనం టైర్ డ్రైవర్ అప్రమత్తతతో తప్పిన పెను ప్రమాదం.గతంలోనూ రేవంత్ కాన్వాయ్‌లో ఇలాంటి ఘటనే సీఎం రేవంత్ రెడ్డి కాన్వాయ్‌కు త్రుటిలో పెను ప్రమాదం తప్పింది. హైదరాబాద్ ఔటర్ రింగ్ రోడ్డు ఓఆర్ఆర్,ఎగ్జిట్ 17 వద్ద వేగంగా ప్రయాణిస్తున్న సమయంలో కాన్వాయ్‌లోని జామర్ వాహనం టైర్ అకస్మాత్తుగా పేలిపోయింది. డ్రైవర్ అప్రమత్తంగా వ్యవహరించి, చాకచక్యంగా



వాహనాన్ని నియంత్రించడంతో ప్రమాదం తప్పింది. ఈ ఘటనతో కాన్వాయ్‌లోని భద్రతా సిబ్బంది, అధికారులు ఒక్కసారిగా అ ప్ర మ త్త మ య్యా రు . వెంటనే స్పందించిన

మిగతా 4వ పేజీలో

## 2025–26 పదో తరగతి పరీక్షల షెడ్యూల్ విడుదల

**దశ, హైదరాబాద్:**
;తెలంగాణ రాష్ట్రంలో 202526 విద్యా సంవత్సరానికిగానూ పదో తరగతి పరీక్షల షెడ్యూల్ విడుదలైంది. మార్చి 14వ తేదీ నుంచి ఏప్రిల్ 16వ తేదీ వరకు టెన్త్ పరీక్షలు నిర్వహించనున్నారు. ఈ మేరకు రాష్ట్ర విద్యాశాఖ అధికారిక ప్రకటన విడుదల చేసింది. అన్ని సాధారణ అకడమిక్ పరీక్షలు ఉదయం 9.30 గంటల నుంచి మధ్యాహ్నం 12.30 గంటల వరకు నిర్వహించనున్నట్లు ప్రకటనలో పేర్కొంది. ఆబ్జెక్టివ్ టైప్ (పార్ట్ బి) ప్రశ్నలకు చివరి 30 నిమిషాల్లోనే సమాధానాలు రాయాలని స్పష్టం చేసింది. ఇక ఫిజిక్స్, బయాలజీ పరీక్షలు మాత్రం



ఉదయం 9.30 గంటల నుంచి 11 గంటల వరకు మాత్రమే జరుగుతాయని తెలిపింది. చివరి 15 నిమిషాల్లోనే పార్ట్ బి ప్రశ్నలకు సమాధానాలు రాయాల్సి ఉంటుందని పేర్కొంది.

**పరీక్ష తేదీల షెడ్యూల్..**
మార్చి 14న ఫస్ట్ లాంగ్వేజ్ (తెలుగు),మార్చి 18న సెకండ్

మిగతా 4వ పేజీలో




### సోనియా గాంధీకి ఢిల్లీ కోర్టు నోటీసులు

**దశ, న్యూ ఢిల్లీ:**
కాంగ్రెస్ అగ్రనాయకురాలు సోనియా గాంధీకి ఢిల్లీ కోర్టు నోటీసులు ఇచ్చింది 1983లో భారత పౌరసత్వం పొందడానికి మూడేండ్ల

4లో..

జ్వాల
దశ
నిజం.. నిర్భయంగా..



బుధవారం
10-12-2025
WWW.
DASHANEWS
.COM



## ఘనంగా సోనియా గాంధీ 79 జన్మదిన వేడుకలు

**దశ, మెట్ పల్లి :** కాంగ్రెస్ పార్టీ అధినేత్రి సోనియా గాంధీ 79 వ జన్మదినాన్ని పురస్కరించుకొని మంగళవారం స్థానిక కాంగ్రెస్ పార్టీ కార్యాలయంలో మాజీ సర్పంచ్ ప్రముఖ న్యాయవాది టి పిసిసి నాయకులు కొమిరెడ్డి లింగారెడ్డి ఆధ్వర్యంలో సోనియా గాంధీ చిత్రపటానికి పాలాభిషేకం చేసి ఘనంగా కేక్ కోసి మిఠా యిల పంపిణీ కార్యక్రమం చేపట్టారు ఈ సందర్భంగా మాట్లాడుతూ సోనియా గాంధీ కాంగ్రెస్ పార్టీ పక్షాన భారతదేశం లో బడుగు బలహీన వర్గాలకు చేసిన సేవలు కొనియాడారు భవిష్యత్తులో కాంగ్రెస్ పార్టీ దేశంలో అధికారం వస్తే ఎస్సీ ఎస్టీ మైనార్టీ ప్రజలకు మరిన్ని సంక్షేమ పథకాలు అందుతాయని ఆశ భావం వ్యక్తం చేశారు ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు పట్టణ మైనారిటీ సెంట్రల్ కమిటీ మాజీ అధ్యక్షులు ఎస్.కె వకీల్ పట్టణ మాజీ అధ్యక్షులు ఖమ్మం నాగరాజు కరీంనగర్ పంచాయతీ సెక్రటరీ అసోసియేషన్ మాజీ అధ్యక్షులు కుందేళ్ళ మురళి తూర్పు లక్ష్మయ్య రైతు నాయకులు కొమ్మిరెడ్డి నడిపి లింగారెడ్డి ఎన్ ఎస్ యు ఐ పట్టణ నాయకులు హరీష్ తదితరులు పాల్గొన్నారు.

## గ్రామ పంచాయతీ ఎన్నికల సందర్భంగా

# తెలంగాణలో వైన్ షాపులు బంద్

❖ *మూడు విడతల్లో మద్యం నిషేధం*




**దశ, హైదరాబాద్ :** తెలంగాణ గ్రామ పంచాయతీ ఎన్నికల నేపథ్యంలో రాష్ట్రవ్యాప్తంగా మద్యం విక్రయాలపై అధికారులు కఠిన నిషేధం విధించారు. పోలింగ్ ప్రక్రియలో ఎటువంటి ఉద్రిక్తతలు, అవాంఛనీయ ఘటనలు చోటు చేసుకోకుండా ఉండేందుకు ఈ నిర్ణయం తీసుకున్నట్లు ఎక్సైజ్ శాఖ ప్రకటించింది. మొదటి విడత: డిసెంబర్ 9 నుంచి నిషేధం. డిసెంబర్ 11న జరగనున్న తొలి విడత ఎన్నికలకు సంబంధించి, డిసెంబర్ 9 సాయంత్రం 5 గంటల నుంచి పోలింగ్ ముగిసి, ఓట్ల లెక్కింపు పూర్తయ్యే వరకు తొలి విడత ప్రాంతాల్లోని అన్ని మద్యం దుకాణాలు మూసివేయాలని ఆదేశాలు జారీ చేశారు. ఈ విడతలో రాష్ట్రవ్యాప్తంగా 4,236 స్థానాల్లో పోలింగ్ జరుగుతుంది.

**రెండవ విడత: డిసెంబర్ 12-14**

డిసెంబర్ 14న జరిగే రెండవ విడత పోలింగ్ కోసం, డిసెంబర్ 12 సాయంత్రం 5 గంటల నుంచి డిసెంబర్ 14 ఫలితాలు వచ్చేంత వరకు, ఆయా గ్రామాల్లో మద్యం నిషేధం అమలు ఉంటుంది.

**మూడవ విడత: డిసెంబర్ 15-17**

మూడవ విడత ఎన్నికలు డిసెంబర్ 17న జరుగుతాయి. దీంతో సంబంధించి, డిసెంబర్ 15 సాయంత్రం 5 గంటల నుంచి డిసెంబర్ 17 ఓట్ల లెక్కింపు పూర్తయ్యే వరకు ప్రాంతంలోని అన్ని వైన్ షాపులు, బార్లు పూర్తిగా మూసివేయాలని అధికారులు స్పష్టం చేశారు.

**బార్లు, రెస్టారెంట్ల మీద కూడా ఆంక్షలు**

ఈ నిషేధం కేవలం వైన్ షాపులకే పరిమితం కాదు. బార్లు, మద్యం సరఫరా చేసే రెస్టారెంట్లు ఈ నిషేధానికి లోబడి ఉంటాయని కలెక్టర్లు స్పష్టంగా తెలియజేశారు. నిబంధనలు ఉల్లంఘిస్తే కఠిన చర్యలు, ఎవరైనా దుకాణాలు దొంగ చాటుగా మద్యం విక్రయించినా, లేదా నిబంధనలు అతిక్రమించినా కఠిన చర్యలు తీసుకుంటామని ఎక్సైజ్ అధికారులు హెచ్చరించారు. ఎన్నికల ప్రాంతాల్లో నిఘాను మరింత పెంచినట్లు వెల్లడించారు.

**ఎన్నికలకు ఉత్సాహం:**

గ్రామ పంచాయతీ ఎన్నికల్లో ప్రజలు, అభ్యర్థులు ఉత్సాహంగా పాల్గొంటున్నారు. సర్పంచ్ మరియు వార్డు సభ్యుల ఎన్నికలతో గ్రామాల భవిష్యత్తు రూపుదిద్దుకోనుంది. పోలింగ్ జరిగిన రోజే సాయంత్రం ఫలితాలను ప్రకటించేందుకు అధికారులు ఏర్పాట్లు పూర్తి చేశారు.



## గండి హనుమాన్ చెక్‌పోస్ట్‌ను తనిఖీ చేసిన అదనపు ఎస్పీ శేషాద్రిని రెడ్డి

**దశ, మెట్ పల్లి:** సర్పంచ్ ఎన్నికల నేపథ్యంలో జిల్లా వ్యాప్తంగా వాహన తనిఖీలు ముమ్మరంగా నిర్వహిస్తున్నట్లు అదనపు ఎస్పీ శేషాద్రిని రెడ్డి తెలిపారు. ఇబ్రహీంపట్నం పోలీస్ స్టేషన్ పరిధిలో మంగళవారం జిల్లా బార్డర్ వద్ద ఏర్పాటు చేసిన గండి హనుమాన్ చెక్‌పోస్ట్ ను ఆకస్మికంగా సందర్శించి తనిఖీ చేశారు.ఈ సందర్భంగా అదనపు ఎస్పీ మాట్లాడుతూ ఎన్నికల ప్రవర్తన నియమావళిని జిల్లాలో కట్టుదిట్టంగా అమలు చేస్తునామని, నగదు, మద్యం, ఉచిత పంపిణీలు, ఇతర ప్రలోభాలపై ప్రత్యేక నిఘా కొనసాగుతున్నదని తెలిపారు. ఎన్నికల కోడ్ అమల్లోకి వచ్చినందున పోలీసులు అన్ని శాఖల సమన్వయంతో ఎన్ఫోర్స్‌మెంట్ డ్రైవ్‌ను కఠినంగా అమలు చేస్తున్నట్లు చెప్పారు. ఓటర్లను ప్రలోభ పెట్టే ఏ చర్యలకు కూడా ఎవరూ పాల్పడవద్దు అని ఎన్నికలకు సంబంధించి అక్రమంగా నగదు, మద్యం లేదా వస్తువులు తరలిస్తే, సంబంధిత వ్యక్తులపై కేసులు నమోదు చేసి కఠిన చర్యలు తీసుకుంటాం అన్నారు.చెక్‌పోస్ట్ వద్ద సిబ్బంది ప్రతి వాహనాన్ని క్షుణ్ణంగా, పకడ్బందీగా తనిఖీ చేయాలని, అప్రమత్తంగా వ్యవహరించాలని సూచించారు.అనంతరం ఇబ్రహీంపట్నం పోలీస్ స్టేషన్ పరిధిలోని మోడల్ స్కూల్లో ఏర్పాటు చేసిన పోలింగ్ కేంద్రాన్ని పరిశీలించారు. ఎస్పీ వెంట డీఎస్పీ రాములు, మెట్ పల్లి సీ.ఐ అనిల్ కుమార్, ఇబ్రహీంపట్నం ఎస్.ఐ అనిల్ చెక్ పోస్ట్ సిబ్బంది ఉన్నారు.

## మహిళ కార్మికులకు మద్దతుగా బిజెపి ఉప్పల్ మాజీ శాసనసభ్యులు ఎన్ వి ఎస్ ఎస్ ప్రభాకర్



**దశ, ఓయూ :** నాచారం పారిశ్రామిక వాడలోని షాహి ఎక్సపోర్ట్స్ సంస్థ మహిళా కార్మికుల నీరసనదీక్ష చేపట్టారు. దిగిరానియాజమాన్యం. కార్మికులకు మద్దతుగా దీక్షలో కొనసాగుతున్న ఉప్పల్ మాజీ శాసనసభ్యులు ఎన్ వి ఎస్ ఎస్ ప్రభాకర్.ఈ సందర్భంగా ప్రభాకర్ మాట్లాడుతూ యాజమాన్యం దిగివచ్చి ఎన్నో ఏళ్లుగా ఇదే సంస్థ లో పనిచేస్తున్న కార్మికుల న్యాయమైన డిమాండ్లను పరిష్కరించేవరకు ఇక్కడినుండి కదిలేది లేదు అని, యాజమాన్యాన్ని వదిలేది లేదు అని హెచ్చరించారు. 2000 మంది మహిళా కార్మికులు రోడ్డు పైన రెండు రోజులుగా కూర్చొని ఉన్న చలించని యజమాన్య మొండి వైఖరిని తీవ్రంగా ఖండిచారు.ఈ కార్యక్రమంలో మేడ్చల్ అర్బన్ జిల్లా అధికార ప్రతినిధి పోతగాని గోపాల్ గౌడ్, బాలచందర్, శ్రీనివాస శర్మ, రవీంద్ర సాగర్, వెంకటేష్,తెలంగాణ సంపత్ సత్యం,రాజిరెడ్డి, చెంద్రమౌళి,అపర్ణ గౌడ్, మంజులవాణి, బిజెపి ఉప్పల్ నియోజకవర్గం నాయకులు తదితరులు పాల్గొన్నారు.

## కోరుట్ల లో ఘనంగా విజయ్ దివస్ వేడుకలు



**దశ, కోరుట్ల :** తెలంగాణ తల్లి చిత్ర పటానికి మంగళవారం కోరుట్ల ఎమ్మెల్యే డాక్టర్ సంజయ్ కల్వకుంట్ల పాలాభిషేకం చేశారు కేసీఆర్ ఆమరణ దీక్షతో నాటి కేంద్ర ప్రభుత్వం దిగివచ్చి తెలంగాణ ను ప్రకటించిన రోజైన డిసెంబర్ 9నీ పురస్కరించుకొని పట్టణంలోని కొత్త బస్టాండ్ సమీపంలో గల బిఆర్ అంబేద్కర్ విగ్రహానికి ఎమ్మెల్యే పూలమాలలు వేసి ఘన నివాళులు అర్పించారు. అనంతరం తెలంగాణ తల్లి చిత్ర పటానికి పాలాభిషేకం చేశారు. తెలంగాణ రాష్ట్ర సాధన కోసం కేసీఆర్ చావు నోట్లో తలపెట్టారని, ఆయన ఉద్యమ స్ఫూర్తి భావితరాలకు ఆదర్శమని కొనియాడారు. తెలంగాణ కోసం పోరాడిన ఉద్యమకారుల ధైర్యసాహసం చరిత్రలో చిరస్థాయిగా నిలిచిపోతుందని పేర్కొన్నారు. కార్యక్రమంలో స్థానిక ప్రజలు, బీఆర్ఎస్ నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.



## 20 ఎకరాల కోసం రెండూ వర్గాలు ఘర్షణ

❖ *ఒకరికి తీవ్ర గాయాలు, సుపారీ వీడియోలు వైరల్*

**దశ, హైదరాబాద్ :** హయత్ నగర్ పరిధిలోని పాపయ్య గూడాలో సర్వే నెంబర్లు 216, 218, 219 లలో ఉన్న సుమారు 20 ఎకరాల విలువైన భూమి వివాదం తీవ్ర ఘర్షణకు దారితీసింది. ఇరు వర్గాల మధ్య చెలరేగిన ఈ దాడిలో ఒక వ్యక్తి తీవ్రంగా గాయపడ్డారు.భూమి హక్కుల విషయంలో తలెత్తిన వివాదంలో ఒక వర్గానికి చెందిన వ్యక్తులు కర్రలతో దాడికి పాల్పడటంతో గడ్డం రాజు అనే వ్యక్తికి తీవ్ర గాయాలయ్యాయి. వెంటనే బాధితుడు రాజును హయత్ నగర్లోని ఒక ఆసుపత్రికి తరలించారు. ప్రస్తుతం ఆయన పరిస్థితి విషమంగా ఉన్నట్లు వైద్యులు తెలిపారు.ఈ దాడి ఘటన మొత్తం సమీపంలోని సీసీ కెమెరాల్లో రికార్డ్ అయింది.

**గతంలో 20 లక్షల సుపారీ**

ఈ భూ వివాదానికి సంబంధించి మరో సంచలన విషయం వెలుగులోకి వచ్చింది. గాయపడిన రాజును చంపడానికి, గతంలో ప్రత్యర్థి వర్గానికి చెందిన హరి శంకర్ యాదవ్ అనే వ్యక్తి 20 లక్షల మేర సుపారీ ఇచ్చినట్లు ఆరోపణలు ఉన్నాయి.హరి శంకర్ యాదవ్ సుపారీ గురించి మాట్లాడుతున్న వీడియోలు సైతం ప్రస్తుతం సోషల్ మీడియాలో హల్చల్ చేస్తున్నాయి.ఈ ఘటనపై హయత్ నగర్ పోలీస్ స్టేషన్లో కేసు నమోదైంది. పోలీసులు దాడి దృశ్యాలు, సుపారీ వీడియోల ఆధారంగా దర్యాప్తు చేపట్టారు.

## వైకుంఠ ఏకాదశి పర్వదిన ఏర్పాట్లను పరిశీలించిన ఈఓ వెంకట్రావు

**దశ ,యాదగిరిగుట్ట:** యాదగిరిగుట్ట అనుబంధ దేవాలయం పాతగుట్ట శ్రీ లక్ష్మీనరసింహస్వామి దేవాలయాన్ని ఆలయ ఈవో వెంకట్రావు సందర్శించారు. ఈ సందర్భంగా రాబోయే వైకుంఠ ఏకాదశి పర్వదినాన్ని ప్రధాన దేవాలయంలో నిర్వహించే విధంగానే అద్భుతంగా, శోభాయమానంగా నిర్వహించాలని సంబంధిత అధికారులకు ఆదేశాలు జారీ చేశారు. ప్రత్యేకంగా లైటింగ్, పుష్పాలంకరణలు భక్తులకు ఇలాంటి ఇబ్బందులు కలుగకుండా, ఆధ్యాత్మిక వాతావరణం కలిగే విధంగా అన్ని ఏర్పాట్లు సక్రమంగా ఉండాలని సూచించారు.అంజనేయస్వామి దేవాలయం మెట్ల మార్గంలో నిర్మాణంలో ఉన్న షెడ్ పనులను పరిశీలించి, పనుల అమలు నాణ్యత ప్రమాణాలతో నిర్వహించాల్సిందిగా ఆదేశించారు. గదుల్లో ఏవైనా సమస్యలు లేదా మరమ్మతులు ఉన్నా వెంటనే పరిష్కరించాలని, రూమ్ ఎంక్వైరీ కౌంటర్‌లో ఫిర్యాదు రిజిస్టర్ నిర్వహించి అందులో నమోదు చేసిన అంశాలను తక్షణమే పరిష్కరించాలని కూడా ఆదేశించారు.ఈ సందర్శన సందర్భంగా ఈఓ సిబ్బందికి కఠిన



హెచ్చరిక చేస్తూ, భక్తులకు ఎలాంటి అసౌకర్యం కలగకూడదని, సేవా వ్యవస్థలో నిర్లక్ష్యం అస్సలు ఊరుకోబోమని స్పష్టం చేశారు. శానిటేషన్, పరిశుభ్రత, భక్తుల సౌకర్యాలు మరియు సేవా ప్రమాణాల విషయంలో ఎటువంటి లోపాలు ఉండరాదని అధికారులను మరియు సిబ్బందిని ఆదేశించారు.

## ప్రశాంతత వాతావరణంలో ఎన్నికలు నిర్వహించాలి: సిఐ




**దశ, నడిగూడెం:** మునగాల సర్కిల్ సిఐ ఆధ్వర్యంలో మునగాల సర్కిల్ పోలీస్ సిబ్బంది తో సిరిపురం వల్లపురం గ్రామాల్లో కావాతు నిర్వహించడం జరిగింది. ఈ సందర్భంగా సిఐ రామకృష్ణారెడ్డి మాట్లాడుతూ గ్రామ పంచాయతీ ఎన్నికలు శాంతియుతంగా ప్రశాంతమైన వాతావరణంలో జరగాలని ముందస్తుగా కవాతు నిర్వహించారు .మండలంలో ఎవరైనా అల్లర్లు సృష్టించిన గొడవలు చేసిన శాంతి భద్రతలకు విఘాతం కలిగించిన అటువంటి వ్యక్తుల పైన చట్టరీత్య చర్యలు తీసుకోవటం జరుగుతుంది. అందుకుఅన్ని గ్రామాల ప్రజలు సహకరించాలని ఆయన తెలియ చేశారు.

## క్షేత్ర పాలకుడైన శ్రీ ఆంజనేయ స్వామి ఆకు పూజ



**దశ, యాదగిరిగుట్ట:** శ్రీ లక్ష్మీనరసింహస్వామి వారి సన్నిధిలో మంగళవారం క్షేత్ర పాలకుడైన శ్రీ ఆంజనేయ స్వామి వారికి ప్రత్యేక పూజలు నిర్వహించారు. విష్ణు పుష్కరిణి ఆవరణలో గల ఆంజనేయ స్వామికి అర్చక బృందం వారు మన్య సూక్త పారాయణముతో అభిషేకం నిర్వహించారు. సింధూరంతో అలంకరించిన స్వామివారికి వివిధ రకాల సుగంధం వెదజల్లే ద్రవ్యాల పూలమాలలతో అలంకరించి నాగవల్లి దలార్చన నిర్వహించారు. ఆకు పూజలో భక్తులు, స్థానికులు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.

## బీసీ సంక్షేమ సంఘం గ్రేటర్ హైదరాబాద్ అధ్యక్షుడిగా అభిలాష్ గౌడ్




**దశ, హైదరాబాద్ :** బీసీ సంక్షేమ సంఘం గ్రేటర్ హైదరాబాద్ అధ్యక్షుడిగా మేడల అభిలాష్ గౌడ్ను నియమిస్తూ జాతీయ బీసీ సంక్షేమ సంఘం అధ్యక్షుడు, రాజ్యసభ సభ్యుడు ఆర్.కృష్ణయ్య నియామకపు పత్రాన్ని అందజేశారు. ఈ సందర్భంగా మంగళవారం మేడల అభిలాష్ గౌడ్ కాచిగూడలో మీడియాతో మాట్లాడుతూ బీసీల డిమాండ్ల సాధన కోసం రాజ్యసభ సభ్యులు ఆర్. కృష్ణయ్య నేతృత్వంలో పనిచేస్తానని తెలిపారు. బీసీల ఓట్లతో అధికారంలోకి వచ్చిన రేవంత్రెడ్డి కాంగ్రెస్ ప్రభుత్వం బీసీలను అణగదొక్కాలని చూస్తోందని ఆరోపించారు. బీసీలతో పెట్టుకుంటే కాంగ్రెస్ పార్టీకి రానున్న ఎన్నికల్లో డిపాజిట్ గల్లంతు అవుతుందని ఆయన హెచ్చరించారు. కార్యక్రమంలో బీసీ సంక్షేమ సంఘం జాతీయ కో ఆర్డినేటర్ డాక్టర్ ర్యాగ అరుణ్ బాబు, తెలంగాణ రాష్ట్ర అధ్యక్షుడు గవ్వల భరత్ కుమార్, వర్కింగ్ ప్రెసిడెంట్ ప్రవీణ్ కుమార్ తదితరులు పాల్గొన్నారు.

# సీఎం రేవంత్‌రెడ్డి ఓయూ పర్యటనపై సర్వత్రా ఆసక్తి

❖ *సీఎం రేవంత్ రెడ్డికి యూనివర్సిటీ సమస్యల స్వాగతం*

❖ *రిక్రూట్మెంట్ ప్రకటన చేయనున్నట్లు సమాచారం.*



**దశ ఓయూ:** రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ఉస్మానియా యూనివర్సిటీ పర్యటన ఈ నెల 10న ఖరారైంది. ఇప్పటికే ఓయూ అభివృద్ధికి వెయ్యి కోట్లు ఇస్తున్నట్లు గతంలో ప్రకటించిన సీఎం బుధవారం ఆర్ట్స్ కాలేజీ వద్ద జరిగే బహిరంగ సభలో సీఎం ఏమి ప్రకటించబోతున్నారు అనే అంశాలపై యూనివర్సిటీలో సర్వత్రా ఆసక్తి నెలకొంది. సీఎం రేవంత్రెడ్డి బాధ్యతలు చేపట్టాక మొట్టమొదటి సారిగా గత ఆస్టులో యూనివర్సిటీలో వివిధ హాస్టల్స్ ప్రారంభోత్సవానికి క్యాంపస్కు వచ్చారు.


ఠాగూర్ ఆడిటోరియంలో జరిగిన కార్యక్రమంలో సీఎం మాట్లాడుతూ యూనివర్సిటీ అభివృద్ధికి వెయ్యి కోట్లు ఇస్తాను ఏలాంటి అభివృద్ధి చేయాలో ప్రణాళికలు సిద్ధం చేయాలనీ యూనివర్సిటీ అధికారులను, ఉన్నత విద్యా శాఖా అధికారులకు సూచనలు చేశారు. ఉస్మానియా యూనివర్సిటీలో గతంలో ఎన్నడూ లేని విధంగా రాష్ట్ర ముఖ్యమంత్రి తాను స్వయంగా డిసెంబర్ లో యూనివర్సిటీకి వస్తాను ఏలాంటి నిర్బంధాలు లేకుండా యూనివర్సిటీలో పర్యటిస్తానని పేర్కొన్నారు. యూనివర్సిటీ అభివృద్ధికి వెయ్యి కోట్లు ఇస్తాను అని ప్రకటించిన దాఖలాలు లేవు. దీంతో ఉస్మానియా యూనివర్సిటీలో వెయ్యి కోట్లపై చర్చ మొదలైంది. యూనివర్సిటీలోని విద్యార్థి సంఘాలు, ఉద్యోగ, సంఘాలు, అధ్యాపక సంఘాలు తమ తమ డిమాండ్లతో సీఎం పర్యటనను స్వాగతిస్తున్నామంటూనే తమ సమస్యలను పరిష్కరించాలనీ అంటున్నారు.

గతనెలరోజులుగా సీఎం రాక కోసం ఉస్మానియా యూనివర్సిటీ గంపెడాశతో వేచి చేస్తుంది. సీఎం వస్తే తమ సమస్యలు పరిష్కారం అవుతాయనీ భావిస్తున్నారు. కాగా యూనివర్సిటీలో ఖాళీగా ఉన్న అధ్యాపక, ఉద్యోగాల భర్తీకి సంబంధించి రిక్రూట్ మెంట్ ప్రకటన చేసే అవకాశం ఉందని ఓయూ అధికారులు అంటున్నారు. ఈ నెల 10న ఉస్మానియా యూనివర్సిటీ ఆర్ట్స్ కాలేజీ వద్ద ఉదయం 10 గంటలకు సీఎం రేవంత్రెడ్డి బహిరంగ సభ ఉంటుంది. ఈ మేరకు యూనివర్సిటీ అధికారులు ఏర్పాట్లు చేస్తున్నారు. భద్రతా పరంగా పోలీసు ఉన్నతాధికారులు ఏర్పాట్లు చేశారు.

జ్వాల
దశ
నిజం.. నిర్భయంగా..



బుధవారం
10-12-2025
WWW.
DASHANEWS
.COM



## బూరుగడ్డ దేవాలయంలో ధనుర్మాస ఉత్సవాలు

**తెలంగాణం, హుజూర్‌నగర్ (డిసెంబర్ 09) :** హుజూర్‌నగర్ మండలం బూరుగడ్డ గ్రామంలో వేంచేసియున్న శ్రీ శాల్మలి కంద ఆదివరాహ లక్ష్మీనరసింహ వేణుగోపాలస్వామి దేవాలయంలో డిసెంబర్ 16వ తేదీ నుంచి ధనుర్మాస ఉత్సవాలు అత్యంత వైభవోపేతంగా జరగనున్నాయని, ఆలయ ఈవో ఎంపీ లక్ష్మణరావు తెలిపారు. మంగళవారం దేవాలయంలో ధనుర్మాస ఉత్సవాలకు సంబంధించిన కరపత్రాన్ని ఆవిష్కరించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ధనుర్మాసంలో వేణుగోపాల స్వామికి పంచామృతాలతో అభిషేకములు నిర్వహించబడతాయని తెలిపారు. డిసెంబర్ 30వ తేదీ వైకుంఠ ఏకాదశి ఉత్తర ద్వార దర్శనం తదుపరి బూరుగడ్డ గ్రామంలో స్వామివారిని ఊరేగింపు కార్యక్రమం నిర్వహించబడుతుందని పేర్కొన్నారు. గోదాదేవికి పంచామృత అభిషేకములు, కుంకుమ పూజలు నిర్వహించబడతాయని తెలిపారు.కావున భక్తులు ఈ ఉత్సవాల్లో పాల్గొని స్వామివారి కృపకు పాత్రులు కాగలరని కోరారు. ఈ కార్యక్రమంలో ఆలయ అర్చకులు హరీష్ కుమారాచార్యులు,రమేష్,సిబ్బంది పాల్గొన్నారు.

## ప్రభుత్వ నిధుల ఖర్చుల వివరాలు ఇంటర్నెట్ లో ఉంచాలి

❖ *సుప్రీం కోర్ట్ లో పిల్ పిటిషన్ దాఖలు చేసిన ప్రముఖ సామాజిక నేత అందె రఘు.*



**దశ, హైద్రాబాద్ :** నేను భారతదేశం లో ప్రభుత్వ నిధులు అభివృద్ధి,మరియు పథకాల కోసం ఎంత ఇస్తున్నారు అవి ఎందుకోసం ఖర్చు చేస్తున్నారు. ఆ వివరాలు ప్రజలు సమాచార హక్కు చట్టం క్రింద (RTI) దరఖాస్తు చేయాల్సిన అవసరం లేకుండా స్వచ్ఛందంగా ఇంటర్నెట్ లో పొందు పర్చాలని ప్రముఖ సామజిక నేత అందె రఘు అన్నారు. ఇది ప్రజాధనం ఖర్చుల వివరాలు ఇంటర్ నెట్ ఉంచడం వల్ల ప్రజలకి ప్రతీ రూపాయి ప్రభుత్వం ఎందుకోసం ఖర్చు చేస్తుందో స్పష్టంగా తెలుస్తుంది. ప్రజలకి ప్రభుత్వానికి మధ్య పారదర్శకత పెరుగుతుంది. అవినీతి తగ్గుతుంది. అని 14102025 రోజున సుప్రీం కోర్టు లో భారత రాజ్యాంగం ఆర్టికల్ 32 కింద ప్రజా ప్రయోజన వాజ్యం (పిల్) పిటిషన్ దాఖలు చేశాను. త్వరలో విచారణకు వస్తుందని వివరించారు.

## నాచారంలోని షాహి ఎక్స్ పోర్ట్స్ మహిళా కార్మికుల ఆందోళన.. జీతాలు పెంచాలని డిమాండ్


❖ *రోడ్డుపై బైఠాయించిన 1700 మంది మహిళా కార్మికులు*



**దశ, ఓయూ:** గత కొన్ని సంవత్సరాలుగా పనిచేస్తున్న తమకు జీతాలు పెంచాలని డిమాండ్ చేస్తూ కార్మికులు రెండవ రోజు నాచారంలోని షాహి ఎక్స్ పోర్ట్స్ ముందు పెద్ద ఎత్తున బైటాయించి ఆందోళనను కొనసాగిస్తున్నారు. ఈ సందర్భంగా కార్మికులు మాట్లాడుతూ గత కొన్ని సంవత్సరాలుగా తమతో వెట్టిచాకిరి చేయిస్తున్న యాజమాన్యం జీతాలు పెంచడంలో మాత్రం నిర్లక్ష్యం వహిస్తుందని తీవ్రంగా మండిపడుతున్నారు. చాలీచాలని జీతాలతో తమ జీవితాలను వెల్లబోస్తున్నామని, ఇచ్చే కొద్దిపాటి జీతంలో కూడా కోతలు పెడుతున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. షాయి ఎక్స్పోర్ట్ యాజమాన్యం తమ శ్రమను దోచుకుంటుదని, ఇప్పటికైనా యాజమాన్యం స్పందించి జీతాలు పెంచాలని లేనిపక్షంలో తమకు జీతాలు పెంచే వరకు ఆందోళనలను విరమించేది లేదని హెచ్చరించారు.

## డిసెంబర్ 9 తెలంగాణ రాష్ట్ర సాకారానికి తొలి అడుగు పడిన చారిత్రాత్మక రోజు

❖ *కోదాడ టౌన్ కిసాన్ సెల్ అధ్యక్షులు & సోషల్ మీడియా షేక్ ముస్తఫా*



**దశ, కోదాడ :** ఈరోజు డిసెంబర్ 9 తెలంగాణ రాష్ట్ర సాకారానికి తొలి అడుగు పడిన చారిత్రాత్మక రోజు అని తెలంగాణ ప్రజల త్యాగాలు, విద్యార్థుల పోరాటం, యువత ఆత్మబలిదానాలకు ప్రతిఫలం లభించిన రోజునీ కోదాడ టౌన్ కిసాన్ సెల్ అధ్యక్షులు & సోషల్ మీడియా షేక్ ముస్తఫా అన్నారు. వారు మంగళవారం స్థానిక కాంగ్రెస్ పార్టీ కార్యాలయంలో వారు మాట్లాడుతూ దశాబ్దాల పాటు తెలంగాణ ప్రజల ఆకాంక్షగా ఉన్న స్వరాష్ట్ర స్వప్నాన్ని నెరవేర్చడంలో కీలక పాత్ర పోషించిన సోనియా గాంధీ గారు, తెలంగాణ ప్రజల మనసుల్లో "తల్లి సోనియా"గా నిలిచిపోయారన్నారు. ఈ చారిత్రాత్మక అడుగు వెనుక సోనియా గాంధీ గారి ధృడ సంకల్పం, తెలంగాణ భావోద్వేగాలపై ఆమెకు ఉన్న గౌరవం ప్రత్యేకంగా నిలిచిపోయాయినీ. తెలంగాణ తల్లికి న్యాయం చేయాలనే ఆమె నిర్ణయమే మన రాష్ట్ర పునరుద్ధరణకు మార్గదర్శకమైందనీ. సోనియా గాంధీ గారు మీరు ఆరోగ్యంగా, ఆనందంగా ఉండి ఇంకా ఎన్నో సంవత్సరాలు ప్రజలకు సేవ చేస్తూ దేశానికి, ప్రజాస్వామ్యానికి మార్గనిర్దేశం చేయాలని ఆకాంక్షిస్తూ, తెలంగాణ రాష్ట్ర ప్రజల తరపున మీకు హృదయపూర్వక జన్మదిన శుభాకాంక్షలు తెలియజేస్తున్నామని అన్నారు.

# ప్రజల సంక్షేమమే కాంగ్రెస్ ప్రభుత్వ ధ్యేయం





❖ *చిన్నగూడూరు మండలంలోని గ్రామాల్లో పర్యటన*

❖ *కాంగ్రెస్ పార్టీ సర్పంచ్ అభ్యర్థుల గెలుపే ధ్యేయంగా విస్తృత ప్రచారం*

❖ *కాంగ్రెస్ అభ్యర్థులనుగెలిపిస్తే గ్రామాలు మరింతగా అభివృద్ధి*

❖ *ఎన్నికల ప్రచారంలో డోర్నకల్ శాసన సభ్యులు డిప్యూటీ స్పీకర్ రామచంద్ర నాయక్*

**దశ, మహబూబాబాద్:** రానున్న సర్పంచ్ ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీ తరపున పోటీ చేస్తున్న అభ్యర్థులను గెలిపించి గ్రామాలను అభివృద్ధి పథంలో ముందుకు తీసుకెళ్తామని డోర్నకల్ శాసన సభ్యులు డిప్యూటీ స్పీకర్ రామచంద్ర నాయక్ అన్నారు,మహబూబాబాద్ జిల్లా చిన్న గూడూరు మండలం లోని,గుండంరాజుపల్లి, పగిడిపల్లి, జయ్యరం, మన్నెగూడెం, చిన్న గూడూరు, ఉగ్గం పల్లి, గ్రామాల్లో సర్పంచ్ ఎన్నికల ప్రచారంలో పాల్గొన్నారు,అనంతరం మాట్లాడుతూ గత బి ఆర్ఎస్ పాలనలో కేసీఆర్ తెలంగాణ రాష్ట్రాన్ని అప్పుల కుప్పగా మార్చడని,కొడుకు,కోడలు,అల్లుడు, దోచుకుతిన్నారారని దుయ్యబట్టారు, కాంగ్రెస్ పాలన వచ్చాక కేసీఆర్ చేసిన అప్పులకి ప్రతి ఏటా ఒక లక్ష యాభై వేల కోట్ల వడ్డీ కడుతుందని అన్నారు,అదేవిధంగా ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ఆధ్వర్యంలో కాంగ్రెస్ పాలన వచ్చిన రెండు సంవత్సరాలలో రెండు లక్షల మంది రైతులకు రుణ మాఫీ,ఆడపడుచులకు ఉచిత బస్సు,రేషన్ కార్డులు,నిరుద్యోగులకు 65 వేల ఉద్యోగాలు,ఉచిత కరెంటు,సన్నబియ్యం,మహిళ సంఘాల ఆడపడుచులకు చీరలు,లాంటి అనేక సంక్షేమ పథకాలు అందించిందని ఆయన అన్నారు,నమ్మి బి ఆర్ఎస్ కి ఓటు వేస్తే అది మోడీకి,వేసినట్లేననీ అన్నారు,దున్న పోతు కి గడ్డి వేసి బర్రె ను పాలు ఇవ్వమనే చందంగా ఉంటుందని అధికారంలో లోని బి ఆర్ఎస్ పార్టీ కి ఓటు వేసి గెలిపిస్తే గ్రామం ఏ విధంగా అభివృద్ధి చెందుతుందని అన్నారు,రానున్న సర్పంచ్ ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీ సర్పంచ్ అభ్యర్థి కి ఓటు వేసి అధిక మెజారిటీతో గెలిపించి గ్రామాలను అభివృద్ధి పథంలో ముందుకు తీసుకెళ్తామని ప్రజలకు ఆయన సూచించారు,ప్రచార కార్యక్రమం లో మాజీ జడ్పీటీసీ మూల మురళీధర్ రెడ్డి,కాంగ్రెస్ నాయకులు,రావుల రాం రెడ్డి,మారబోయిన వెంకటేశ్వర్లు,సుదగాని నగేష్,కాంగ్రెస్ పార్టీ సర్పంచ్ అభ్యర్థులు,గునిగంటి కమలాకర్,సుగుణమ్మ,బత్తెం రమేష్,నాయకులు,మహిళలు,తదితర గ్రామాల ప్రజలు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.



## గెలుపే ధ్యేయంగా బిఆర్ఎస్ విస్తృత ప్రచారం

❖ *సర్పంచ్ గా నన్ను గెలిపిస్తే గ్రామాన్ని అభివృద్ధి పథంలో ముందుకు తీసుకెళ్తా*

❖ *బి ఆర్ఎస్ సర్పంచ్ అభ్యర్థి చెక్కల శ్రీను*

**దశ, మహబూబాబాద్:** మహబూబాబాద్ జిల్లా చిన్న గూడూరు మండలం గుండం రాజుపల్లి గ్రామంలోని బి ఆర్ఎస్ పార్టీ ఆధ్వర్యంలో విస్తృత ప్రచారం నిర్వహించారు,బి ఆర్ఎస్ పార్టీ తరపున సర్పంచ్ అభ్యర్థి గా పోటీచేస్తున్న మాజీ ఎంపీటీసీ చెక్కల మమత,శ్రీను ఇంటింటి ప్రచారం నిర్వహించారు,గత బి ఆర్ఎస్ పాలనలో చేసిన అభివృద్ధి పనులను ప్రజలకు వివరిస్తూ,సర్పంచ్ గా నన్ను గెలిపించి గ్రామాన్ని అభివృద్ధి పథంలో ముందుకు తీసుకెళ్తామని అన్నారు,అంతేకాక రానున్న రోజుల్లో మళ్ళీ బి ఆర్ఎస్ పార్టీ ప్రభుత్వం అధికారంలోకి వస్తుందని,అన్నారు డోర్నకల్ నియోజక వర్గంలో డి ఎస్ రెడ్యా నాయక్ చేసిన అభివృద్ధే తప్ప ఇప్పటి వరకు ఏటువంటి అభివృద్ధి పనులు జరగలేదని అన్నారు,ప్రచారంలో తన వెంట బి ఆర్ఎస్ నాయకులు,జక్కుల శ్రీశైలం, ఉప్పలయ్య, విజయ్, అశోక్, వెంకన్న, మహేష్, శంకర్, భిక్షపతి, ఉపేందర్, మల్లయ్య, కొమురమ్మ, అంజి, యకాన్న, కవిత, నరేష్, సుభద్ర, గణేష్, తదితరులు పాల్గొన్నారు.

## ఎన్ని అడ్డంకులు వచ్చిన సరే ఒంటరిగానే పోరాడుతా: స్వాతంత్ర అభ్యర్థి

❖ *రిటైర్ ఆర్మీ జవాన్ రామారావు కల్యాణి*



**దశ, సూర్యాపేట:** సూర్యాపేట జిల్లా నడిగూడెం మండలం తెల్లబల్లి గ్రామానికి చెందిన నెమ్మాది రామారావు నిరు పేద కుటుంబం. తల్లి తండ్రి పేద వారు ఎంతో కష్టపడి కుమారుడిని ఉన్నత చదువులు చదివించారు. ఆకుమారుడు ఉద్యోగమే ద్వేయంగ పట్టువద లని విక్రమార్కుడిల అహర్నిశలు కష్టపడి ఉద్యోగం సాధించాడు.దేశ నడిబొడ్డున మనం కోసం మన దేశం కోసం ఇరవై సంవత్సరాలు పరాయి దేశస్తుడు మన ఇలాకిలో అడుగు పెట్టకుండా పహారా కాసి విరామం తీసుకున్నాడు. నేడు తన పుట్టిన ఊరిలో గ్రామ అభివృద్ధి కి నాంది పాలకాలనీ తన సతీమనిని గ్రామ సర్పంచ్ గా నామినేషన్ వేయంచాడు. ఆనాడు నేను దేశం కోసం ఎన్నో నిద్రలేని రాత్రులు గడిపి నాకర్తవ్యం నిర్వహించాను. ఈరోజు నా గ్రామం లో ఇంకా వెంకబడిన ప్రజలు,డబ్బు ఆశ చూపి వారి మాటలే అధికారంగా భావించే రాజకీయ నాయకులు అమాయకులైన ప్రజలను గుప్పిట్లో పెట్టుకొని పెత్తనం చేస్తున్నారు. ఇకపై ఆ రాజకీయనాయకుల ఆగడాలు పెత్తనాలు గ్రామం లో చాలామని కాకుండా నాభార్యని సర్పంచ్ గా ఉంచాను ఈ పోరాటం లో నాకు అండగా ఎ రాజకీయ నాయకులు నాకు అండగా లేరు అయినా నేను నా వంటరి పోరాటం ఆపను. విజయం మమ్మల్ని వరిస్తే నా గ్రామం లో మార్పులు గ్రామ ప్రజలకు అర్థం అయ్యేలా చేస్తానని రిటైర్ జవాన్ రామారావు అన్నారు.

## డిసెంబర్ 9, 2009 చారిత్రక ప్రకటన – కాంగ్రెస్ పార్టీ ఘనత

❖ *డా. మన్మోహన్ సింగ్, శ్రీమతి సోనియా గాంధీ నాయకత్వ పటిమ : డిప్యూటీ మేయర్ శ్రీలత శోభన్ రెడ్డి*



**దశ, ఓయూ:** డిప్యూటీ మేయర్ మోతే శ్రీలత శోభన్ రెడ్డి మాట్లాడుతూ, నేటికి సరిగ్గా పదహారేళ్ల క్రితం 2009 డిసెంబర్ 9న, నాటి కేంద్ర హోంమంత్రి పి. చిదంబరం ప్రత్యేక తెలంగాణ రాష్ట్ర ఏర్పాటు ప్రక్రియను ప్రారంభిస్తున్నట్లు చేసిన చారిత్రక ప్రకటనను మంగళ వారం యావత్ తెలంగాణ ప్రజలు గర్వంతో, కృతజ్ఞతాభావంతో స్మరించుకుంటున్నారని తెలిపారు.ఈ చారిత్రక నిర్ణయం వెనుక నాటి యూపీఏ ఛైర్‌పర్సన్ శ్రీమతి సోనియా గాంధీ దృఢమైన,ధైర్యశాలి నాయకత్వం,ప్రధానమంత్రి డా. మన్మోహన్ సింగ్ సమర్థవంతమైన పాలనా దక్షత కీలక పాత్ర పోషించాయని పేర్కొన్నారు.తెలంగాణ ప్రజల వేదన, ఆకాంక్షలను లోతుగా అవగాహన చేసుకున్న కాంగ్రెస్ వర్కింగ్ కమిటీ (CWC), శ్రీమతి సోనియా గాంధీ మార్గదర్శకత్వంలో ఎటువంటి కాలయాపనకు తావులేకుండా వేగంగా నిర్ణయం తీసుకుందని తెలిపారు. తెలంగాణ చరిత్ర, ప్రాంతీయ అసమానతలపై ఆమెకు ఉన్న లోతైన అవగాహనతో పాటు, రాష్ట్ర విభజన ప్రజాస్వామ్యబద్ధంగా చేయాల్సిన చారిత్రక బాధ్యత అన్న నిబద్ధత వల్లే ఈ కీలక నిర్ణయం సాధ్యమైందన్నారు. నాటి ప్రధానమంత్రి డా. మన్మోహన్ సింగ్ ఈ సున్నితమైన అంశాన్ని న్యాయపరంగా, పరిపాలనాపరంగా పరిష్కరించేందుకు పూర్తి మద్దతు ప్రకటిస్తూ, కేంద్ర మంత్రివర్గం ద్వారా అవసరమైన చర్యలకు పునాది వేశారని వివరించారు. కేంద్ర హోంమంత్రి పి. చిదంబరం చేసిన "తెలంగాణ ప్రజల ఆకాంక్షలను గౌరవిస్తూ, ప్రత్యేక తెలంగాణ రాష్ట్ర ఏర్పాటు ప్రక్రియను వెంటనే ప్రారంభించాలని కేంద్ర ప్రభుత్వం నిర్ణయించింది" అనే ప్రకటన యావత్ తెలంగాణలో ఆనందోత్సాహాలను నింపిందని పేర్కొన్నారు.డిసెంబర్ 9న సోనియా గాంధీ జన్మదినాన ఈ ప్రకటన వెలువడటం, తెలంగాణ ప్రజలకు కాంగ్రెస్ పార్టీ అందించిన చారిత్రక బహుమతిగా చరిత్రలో నిలిచిపోయిందని తెలిపారు. నేడు తెలంగాణ రాష్ట్రం ఏర్పాటు అయి, ముఖ్యమంత్రి అనుముల రేవంత్ రెడ్డి సమర్థ నాయకత్వంలో రాష్ట్రం అన్ని రంగాల్లో అభివృద్ధి పథంలో ముందుకు సాగడానికి మూల కారణమైన కాంగ్రెస్ పార్టీకి, డా. మన్మోహన్ సింగ్ కి, ముఖ్యంగా ధైర్యశాలి నాయకురాలు శ్రీమతి సోనియా గాంధీ కి తెలంగాణ ప్రజల తరపున కృతజ్ఞతలు తెలియజేశారు.

## 'ఛాంపియన్' నుంచి మనసుని హత్తుకునే పాట సల్లంగుండాలే రిలీజ్



ఫ్రెష్, ఆకట్టుకునే కథలను అందించడంలో స్వప్న సినిమాస్ ఎల్లప్పుడూ ముందంజలో ఉంటుంది. వారి అప్ కమింగ్ వెంచర్ ఛాంపియన్ ఆసక్తికరమైన ప్రమోషనల్ కంటెంట్‌తో ఇప్పటికే బజ్ క్రియేట్ చేసింది. జీ స్టూడియోస్ సమర్పణ లో ఆనంది ఆర్ట్ క్రియేషన్స్, కాన్సెప్ట్ ఫిల్మ్స్‌తో కలిసి నిర్మిస్తున్న ఈ చిత్రంలో ఈ చిత్రంలో రోషన్, అనస్వర రాజన్ లీడ్ రోల్స్ పోషిస్తున్నారు. నందమూరి కళ్యాణ్ చక్రవర్తి, అర్చన కీలక పాత్రల్లో నటించారు.

ఇప్పుడు మేకర్స్ సెకండ్ సింగిల్ సల్లంగుండాలే రిలీజ్ చేశారు. వివాహానికి ముందు వధువు నిశ్శబ్దంగా కూర్చుని, తన ఇల్లు, గ్రామాన్ని విడిచిపెట్టాలనే ఆలోచనతో బాధపడుతోంది. తండ్రి ఆమెను ఓదార్చడానికి వస్తాడు. అక్కడే పాట ప్రారంభమవుతుంది. ఆమె సంతోషంగా, ప్రశాంతంగా ఉండాలని అతను ఆశీర్వదించినప్పుడు కుటుంబం మొత్తం గ్రామం వివాహ వేడుకల ప్రారంభాన్ని ఈ సాంగ్ అద్భుతంగా ప్రజెంట్ చేసింది.

తోట తరణి ప్రీఇండిపెండెన్స్ కాలాన్ని అద్భుతమైన డీటెయిల్స్‌తో రిక్రియేట్ చేశారు, ఆర్. మధీ కెమెరా వర్క్ ఆ ప్రపంచంలోకి మనల్ని లీనం చేస్తుంది. ఈ చిత్రానికి ఎడిటింగ్ బాధ్యతలను లెజెండరీ కోటగిరి వెంకటేశ్వరరావు నిర్వహిస్తున్నారు. ఈ చిత్రం డిసెంబర్ 25న ప్రపంచవ్యాప్తంగా విడుదల కానుంది. తారాగణం: రోషన్, అనస్వర రాజన్, నందమూరి కళ్యాణ్ చక్రవర్తి

# సినిమా దశ

## చాయ్ షాట్స్ ఓటీటీ ప్లాట్‌ఫామ్ లాంచింగ్

తెలుగు డిజిటల్ ఎంటర్టైన్‌మెంట్‌కి పదేళ్లుగా కొత్త దారులు చూపిస్తున్నచాయ్ బిస్కెట్, దేశంలోని తొలి రీజినల్ షార్ట్ సిరీస్ ఓటీటీ ప్లాట్ ఫారం 'చాయ్ షాట్స్' ను గ్రాండ్ గా లాంచ్ చేసింది. స్మార్ట్‌ఫోన్ ప్రేక్షకుల కోసం ప్రత్యేకంగా రూపొందించిన "థర్డ్ స్క్రీన్ ప్లాట్‌ఫార్మ్" లో 2 నిమిషాలకు లోపు ఉండే ప్రీమియం, వెర్టికల్, స్క్రిప్టెడ్ ఎపిసోడ్లు ఉంటాయి. ఈ సందర్భంగా హీరో, ప్రొడ్యూసర్ రానా దగ్గుపాటి మాట్లాడుతూ.. ఓటిటిలు లేనప్పుడు, అమితాబచ్చన్ తప్పితే మిగతా స్టార్స్ ఎవరూ కూడా టీవీలోకి రానప్పుడు, తెలుగు వాళ్లకి థియేటర్ తర్వాత జెమినీ టీవీ ఒక్కటే ఉన్నప్పుడు.. ఆ సమయంలో శరత్ అనురాగ్‌ని నేను కలిశాను. వీళ్లకున్న కల్చర్, ఆటిట్యూడ్, క్రియేటివ్ పర్స్పెక్టివ్ అద్భుతం. మేము కలిసి టీవీ షోలు, స్టేజి ఈవెంట్స్, మూవీ మార్కెటింగ్ ఎలా ఎన్నో చేశాం.

నా ప్రతి జర్నీలో వాళ్ళు ఉన్నారు. చాయ్ షాట్స్.. కంటెంట్ క్రియేటర్స్ చేతిలో ఒక ఎక్స్ట్రీమ్ పవర్. ప్రస్తుతం 200 మంది క్రియేటర్స్ కి ఇది ఎంపార్ చేసింది. ఈరోజుల్లో ఆడియన్స్ ప్రతి దాన్ని బింజ్ వాచ్ చేస్తున్నారు. శరత్ అనురాగ్ ఆలోచనలు ఇన్నోవేటివ్ గా క్రియేటివ్ గా





ఉంటాయి. వాళ్ళు తెలుగు యంగ్ ఆడియన్స్ ని అద్భుతంగా అర్థం చేసుకున్నారు. వాళ్ల జర్నీలో నేను ఒక చిన్న పార్ట్ కావడం చాలా ఆనందంగా ఉంది. ఈ జర్నీలో వాళ్ళకి ఏది కావాలన్నా నేను చేస్తాను. ఈ ఐడియా ని సపోర్ట్ చేస్తూ ఇందులో ఇన్వెస్ట్ చేసిన ఇన్వెస్టర్స్ అందరికీ ఆల్ ది బెస్ట్. ఇందులో ఉన్న కంటెంట్ సినిమాలాగే పాపులర్ అవ్వాలని కోరుకుంటున్నాను.

ఇంత అద్భుతమైన ఈవెంట్ చేసిన శరత్ అనురాగ్ కి కంగ్రాజులేషన్స్. అని అన్నారు. మైత్రి మూవీ మేకర్స్ నిర్మాత రవి శంకర్ మాట్లాడుతూ.. చాయ్ షాట్స్ లాంచ్.. మైత్రి మూవీ మేకర్స్ లాంచ్ లాగే ఫీల్ అవుతున్నాను. ఎందుకంటే మా రెండు సంస్థలు ఒకేసారి మొదలయ్యాయి. వాళ్ళ అచీవ్మెంట్స్ నాకు చాలా ఆనందాన్ని ఇచ్చాయి అన్నారు. చాయ్ బిస్కెట్ శరత్ మాట్లాడుతూ.. టెన్ ఇయర్స్.. 2 బిలియన్ వ్యూస్, అద్భుతమైన స్టోరీస్, టాలెంట్.. ఇదొక గొప్ప ప్రయాణం. మా లైఫ్ లో నెక్స్ట్ చాప్టర్ మొదలు పెడుతున్నాం. షార్ట్ సిరీస్ ఓటిటి ప్లాట్ఫామ్ ని లాంచ్ చేస్తున్నాం. పూర్వకాలం మనం మనమందరం ఎంటర్టైన్మెంట్ కోసం రాత్రుళ్ళు చలిమంట దగ్గర కూర్చుని కథలు చెప్పుకునే వాళ్ళం. ప్రస్తుత రోజుల్లో ఆ ఎంటర్టైన్మెంట్ ని మూడు స్క్రీన్స్ రిప్లేస్ చేశాయి. బిగ్ స్క్రీన్, టీవీ, మొబైల్ స్క్రీన్. రోజులో దాదాపుగా ఆరు గంటలు మనం మొబైల్ ని యూస్ చేస్తున్నామని కొన్ని సర్వేలు చెబుతున్నాయి. ప్రపంచమంతా మొబైల్ కోసం చేసిన వర్టికల్ షాట్స్ కంటెంట్స్ ని ఎంకరేజ్ చేస్తుంది. కానీ భారతదేశం కింగ్ ఆఫ్ స్టోరీ టెల్లర్స్. నేను అనురాగ్, కృష్ణ సాయి, చాయ్ బిస్కెట్ టీ, కొంతమంది ఫ్రెండ్స్ కలిసి షార్ట్ సిరీస్ ఓ టి టి ప్లాట్ఫామ్ లాంచ్ చేస్తున్నాం.ఇండియాలో దీంతో ఒక కొత్త ఎరా మొదలు కాబోతుంది. అది హైదరాబాద్ నుంచే స్టార్ట్ కావడం ఆనందంగా వున్నారు.

జ్వాల
దశ
నిజం.. నిర్భయంగా..





## ప్రభుత్వ నిబంధనలతో పౌరులు ఇబ్బందులు పడకూడదు

**ఇండిగో సంక్షోభంపై ప్రధాని మోదీ**

**దశ, న్యూ ఢిల్లీ :**ఇండిగో సంక్షోభం పై ప్రధాన మంత్రి నరేంద్ర మోదీ తొలిసారి స్పందించారు. ప్రభుత్వం రూపొందించిన నియమ, నిబంధనలు పౌరులను ఇబ్బందులకు గురిచేయకుండా చూసుకోవాల్సిన అవసరాన్ని నొక్కి చెప్పారు. ఇవాళ ఉదయం బీజేపీ నేతృత్వంలో ఎన్డీయే భాగస్వామ్య పార్టీల సమావేశం జరిగింది. ఈ సమావేశంలో ఇండిగో సంక్షోభం గురించి ప్రధాని ప్రస్తావించారు. ఈ విషయాన్ని పార్లమెంటరీ వ్యవహారాల మంత్రి కిరెన్ రిజుజు తెలిపారు. ఇండిగో సంక్షోభంపై ప్రధాని స్పందనకు సంబంధించిన వివరాలను కిరెన్ రిజుజు మీడియాతో పంచుకున్నారు. 'దేశంలోని ఏ పౌరుడూ ప్రభుత్వం నుంచి ఎలాంటి ఇబ్బందులను ఎదుర్కోకుండా చూసుకోవడం మన బాధ్యత. నియమాలు, నిబంధనలు మంచివే.. కానీ వాటిని వ్యవస్థను మెరుగుపరచడానికి మాత్రమే ఉపయోగించాలి ప్రజలను వేధించడానికి కాదు సామాన్య పౌరుల్ని ఇబ్బందిపెట్టే చట్టం, నిబంధన ఉండకూడదు' అని ప్రధాని పేర్కొన్నట్లు కిరెన్ రిజుజు తెలిపారు



## 8550 కోట్లు ఫ్రీ బస్సు జర్నీ

**మొదటి పేజీ తరువాయి**

భావిస్తుంది.మహాలక్ష్మి పథకం ఆర్టిసి లో మహిళలకు రుసు ప్రయాణం ప్రారంభమై రెండు సంవత్సరాలు పూర్తయిన సందర్భంగా మహిళలకు, ఆర్టీసీ సిబ్బందికి, తెలంగాణ రవాణా శాఖ మంత్రి పొన్నం ప్రభాకర్ శుభాకాంక్షలు తెలిపారు. మహిళలు బస్సులలో ప్రయాణం చేయడమే కాదు మహిళలను బస్సులకు యజమానులుగా చేసిన ప్రభుత్వంగా తెలంగాణ ప్రభుత్వం నిలుస్తుందని మంత్రి పొన్నం ప్రభాకర్ అభిప్రాయపడ్డారు.

## సీఎం రేవంత్ కాన్వాయ్‌కు తప్పిన పెను ప్రమాదం

**మొదటి పేజీ తరువాయి**

ట్రాఫిక్ పోలీసులు, జామర్ వాహనానికి స్టెప్నీ టైర్‌ను అమర్చి అవసరమైన మరమ్మతులు పూర్తి చేశారు. అనంతరం వాహనం తిరిగి సీఎం కాన్వాయ్‌లో చేరింది. ఈ ఘటనలో ఎవరికీ ఎలాంటి హాని జరగక పోవడంతో అధికారులు ఊపిరి పీల్చుకున్నారు. గతంలో కూడా సీఎం రేవంత్ రెడ్డి కాన్వాయ్‌లో ఇలాంటి ఘటనే చోటు చేసుకోవడం గమనార్హం. ఈ ఏడాది ఏప్రిల్ 8న ఆయన హైదరాబాద్ నుంచి కొడంగల్ వెళ్తుండగా, వికారాబాద్ జిల్లా మన్నెగూడ వద్ద కాన్వాయ్‌లోని ల్యాండ్ క్రూజర్ కారు టైర్ పంక్చర్ అయి పేలిపోయింది. తాజాగా మరోసారి ఇలాంటి ఘటన జరగడంతో కాన్వాయ్‌లోని వాహనాల భద్రతపై అధికారులు దృష్టి సారించారు.




## సోనియా గాంధీకి ఢిల్లీ కోర్టు నోటీసులు

**మొదటి పేజీ తరువాయి**

ముందే అంటే 1980లో సోనియా గాంధీ ఓటు హక్కు పొందారని మోసం, ఫోర్జరీ ద్వారా ఓటు హక్కు పొందిన ఆమెపై క్రిమినల్ కేసు నమోదు చేయాలని కోరుతూ దాఖలైన పిటిషన్‌కు సమాధానం చెప్పాలని కోర్టు నోటీసుల్లో పేర్కొంది. సోనియా గాంధీతోపాటూ ఢిల్లీ పోలీసులకు కూడా నోటీసులు జారీ చేసింది.సోనియాగాంధీ 1983 ఏప్రిల్ 30న భారత పౌరసత్వం పొందిన విషయం తెలిసిందే. అయితే, అంతకు ముందే అంటే 1980లోనే ఆమె పేరు ఓటర్ల జాబితాలో చేర్చారు. అయితే, నిబంధనలకు విరుద్ధంగా వ్యవహరించిన ఆమెపై ఎఫ్ఐఆర్ నమోదు చేయాలని ఢిల్లీకి చెందిన న్యాయవాది వికాస్ త్రిపాఠి రౌస్ అవెన్యూ మేజిస్ట్రేట్ కోర్టులో ఈ ఏడాది సెప్టెంబర్‌లో పిటిషన్ దాఖలు చేశారు. దీనిపై విచారణ చేపట్టిన కోర్టు సరైన ఆధారాలు లేవని ఈ పిటిషన్‌ను డిస్మిస్ చేసింది. దీంతో కోర్టు తీర్పును సవాల్ చేస్తూ న్యాయవాది వికాస్ త్రిపాఠి రౌస్ రివిజన్ పిటిషన్ దాఖలు చేశారు. దీనిపై రౌస్ అవెన్యూ కోర్టు ఇవాళ విచారణ చేపట్టింది. ఈ మేరకు పౌరసత్వం రాకముందే ఓటర్ల జాబితాలో పేరు ఉండటంపై వివరణ ఇవ్వాలని సోనియా గాంధీకి నోటీసులు జారీ చేసింది. అదేవిధంగా ఢిల్లీ పోలీసులకు కూడా నోటీసులు పంపింది. అనంతరం కేసు తదుపరి విచారణను వచ్చే ఏడాది (2026) జనవరి 6కు వాయిదా వేసింది.ఇటలీలో జన్మించిన సోనియా గాంధీ 1968లో రాజీవ్ గాంధీని వివాహం చేసుకున్నారు. ఆ తర్వాత 1983 ఏప్రిల్ 30న ఆమె భారత పౌరసత్వాన్ని అధికారికంగా స్వీకరించారు. అయితే, పౌరసత్వం పొందడానికి మూడేళ్ల ముందే అంటే 1980లోనే ఆమె పేరు ఓటర్ల జాబితాలో ఉంది. అయితే, ఈ విషయంపై 1982లో నిరసనలు వ్యక్తమవ్వడంతో ఆమె పేరును తొలగించారు. 1983 జనవరిలో తిరిగి చేర్చారు. ఆ ఏడాది ఏప్రిల్ 30న ఆమెకు భారత పౌరసత్వం మంజూరైంది.

## 2025–26 పదో తరగతి పరీక్షల షెడ్యూల్ విడుదల

**మొదటి పేజీ తరువాయి**

లాంగ్వేజ్ (హిందీ),మార్చి 23న థర్డ్ లాంగ్వేజ్ (ఇంగ్లీష్),మార్చి 28న గణితం,ఏప్రిల్ 2న భౌతిక శాస్త్రం,ఏప్రిల్ 7న జీవశాస్త్రం,ఏప్రిల్ 13న సోషల్ స్టడీస్,ఏప్రిల్ 15న OSSC మెయిన్ లాంగ్వేజ్ పేపర్ I,ఏప్రిల్ 16న OSSC మెయిన్ లాంగ్వేజ్ పేపర్ I I,..ఒక్కో పరీక్షకు నాలుగు రోజుల గ్యాప్!ఈ సారి పరీక్ష తేదీల షెడ్యూల్లో అధికారులు స్వల్ప మార్పులు చేశారు. పరీక్షకు.. పరీక్షకు మధ్య ఒకట్రెండు రోజులు విరామం ఇవ్వనున్నారు. విద్యార్థులపై ఒత్తిడి తగ్గించేందుకు నిర్ణయం తీసుకున్నారు. సీబీఎస్ఈ పరీక్షల్లోనూ ఇదే తరహా వ్యవధి ఇస్తున్నారు. దీంతో మన దగ్గర సైతం ఇదే పద్ధతి అనుసరించాలని నిర్ణయించారు. కొన్ని పరీక్షలకు ఒక రోజు.. మరికొన్ని పరీక్షలకు రెండు రోజుల గ్యాప్ రానున్నది. అయితే పరీక్షల మధ్యలో రంజాన్, ఉగాది, మహావీర్ జయంతి, శ్రీరామనవమి వంటి పండుగలు రానున్నాయి. దీంతో కొన్ని పరీక్షలకు నాలుగు నుంచి ఐదు రోజులు గ్యాప్ ఉండనున్నది.

# తెలంగాణకు రెండో రోజు భారీగా పెట్టుబడులు

**మొదటి పేజీ తరువాయి**

DC క్యాంపస్‌ను అభివృద్ధి చేస్తుంది. DC క్యాంపస్‌కు మద్దతుగా అదే ప్రాంతంలో BESS (బ్యాటరీ ఎనర్జీ స్టోరేజ్ సిస్టమ్)ను అభివృద్ధి చేస్తుంది. పెట్టుబడి 6,750 కోట్లు పెడుతుంది. ఇన్‌ఫ్రాకీ DC పార్కుల్లో మొత్తం మౌలిక సదుపాయాల కోసం 70,000 కోట్ల పెట్టుబడి.

భవిష్యత్తులో సిద్ధంగా ఉన్న శీతలీకరణ మౌలిక సదుపాయాలను అభివృద్ధి చేయాల్సి ఉంటుంది. పర్వ్యూ గ్రూప్ గ్లోబల్ కెపాబిలిటీ సెంటర్ (GCC) మరియు ఆల్‌డ్రైవెన్ హైపర్‌స్కేల్ డేటా సెంటర్ క్యాంపస్‌ను స్థాపించడానికి కంపెనీ తెలంగాణలో ఒక ప్రధాన వ్యూహాత్మక పెట్టుబడిని ప్రతిపాదిస్తుంది.

హెటెరో గ్రూప్ దేశీయ ,ప్రపంచ మార్కెట్ల కోసం అధికనాణ్యత ఫార్ములేషన్లలో రాష్ట్ర తయారీ సామర్థ్యాలను పెంచుతూ, తెలంగాణలో పెద్ద ఎత్తున ఫార్మాస్యూటికల్ ఫార్ములేషన్స్ సౌకర్యాలను ఏర్పాటు చేయాలని కంపెనీ ఇప్పుడు ప్రతిపాదించింది. INR 1,800 కోట్లు మరియు రాష్ట్రంలో రాబోయే రెండు సంవత్సరాలలో 9,000 కంటే ఎక్కువ ప్రత్యక్ష , పరోక్ష ఉద్యోగాల సృష్టితో 100 ఎకరాల భూమిని అభ్యర్థిస్తోంది. భారత్ బయోటెక్ కంపెనీ ఇప్పుడు తెలంగాణలో అత్యాధునిక కాంట్రాక్ట్ పరిశోధన, అభివృద్ధి



తయారీ సంస్థ సౌకర్యాన్ని స్థాపించాలని ప్రతిపాదించింది. అరబిందో ఫార్మా కంపెనీ ఇప్పుడు తెలంగాణలో సంక్లిష్టమైన జనరిక్స్, ఇంజెక్టబుల్స్, ఓరల్ సాలిడ్ ఫార్ములేషన్స్, బయోసిమిలర్లు మరియు బయోలాజిక్స్‌లో దాని సామర్థ్యాలను విస్తరించేందుకు రెండు వేల కోట్లతో పెట్టుబడులు పెట్టనుంది. గ్రాన్యూల్స్ ఇండి కంపెనీ ఇప్పుడు తెలంగాణలో ఆంకాలజీ ఉత్పత్తుల కోసం కాంట్రాక్ట్ డెవలప్‌మెంట్ అండ్ మాన్యుఫ్యాక్చరింగ్ ఆర్గనైజేషన్ తో పాటు పెప్టైడ్‌ల తయారీకి అధునాతన సౌకర్యాలను ఏర్పాటు చేయాలని ప్రతిపాదించింది. INR 1,200 కోట్లు, గ్రీన్ ఫార్మా సిటీలో 100 ఎకరాల భూమిని అభ్యర్థిస్తోంది . బయోలాజికల్ E లిమిటెడ్ కంపెనీ తన తదుపరి దశ విస్తరణలో భాగంగా తెలంగాణలో పెద్ద ఎత్తున వ్యాక్సిన్, పరిశోధన & అభివృద్ధి మరియు కాంట్రాక్ట్ డెవలప్‌మెంట్ అండ్ మాన్యుఫ్యాక్చరింగ్ ఆర్గనైజేషన్ సౌకర్యాలను ఏర్పాటు చేయాలని ప్రతిపాదించింది.

**మొదటి రోజు 40 ఎంవోయూలు..**

**ఒకే రోజున రూ. 2.43 లక్షల కోట్ల పెట్టుబడులకు ఒప్పందాలు.**

భారత్ ఫ్యూచర్ సిటీలో ఘనంగా ప్రారంభమైన తెలంగాణ రైజింగ్ గ్లోబల్ సమ్మిట్‌లో తొలిరోజే సుమారు రూ2.43 లక్షల కోట్ల పెట్టుబడుల ఒప్పందాలు కుదిరాయి. 35 ఎంఓయూలపై సంతకాలు జరిగాయి. దీని ద్వారా తెలంగాణ రాష్ట్రం "విజన్ 2047" దిశగా వేగంగా పయనిస్తున్న ఆర్థికశక్తిగా తన సుస్థిర స్థానాన్ని చాటుకుంది. ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి, పరిశ్రమల మంత్రి శ్రీధర్ బాబు ఆధ్వర్యంలో తొలి రోజు డీప్‌టెక్, గ్రీన్ ఎనర్జీ, ఏరోస్పేస్ రంగాల్లో పలు పెట్టుబడుల ఒప్పందాలపై సంతకాలు చేశారు.తెలంగాణలో పెట్టుబడులకు దేశంతోపాటు ఇతర దేశాల నుంచి ప్రముఖ కంపెనీలు పెట్టుబడులు పెట్టేందుకు ముందుకు వచ్చాయి. దీంతో ఒకే రోజున రూ. 2.43 లక్షల కోట్ల పెట్టుబడులను ప్రభుత్వం ఆకర్షించింది. ఈ పెట్టుబడులు రాష్ట్ర అభివృద్ధికి, పెద్ద ఎత్తున ఉద్యోగావకాశాల సృష్టికి దోహదపడనున్నాయి. ప్రముఖ సంస్థలు, పెట్టుబడిదారులు, అంతర్జాతీయ కంపెనీలు తెలంగాణలో తమ ప్రాజెక్టులను నెలకొల్పేందుకు ముందుకువచ్చాయి. పునరుత్పాదక ఇంధనం, బయోటెక్, సినిమా నిర్మాణం, మీడియా, విద్య, టెక్నాలజీ వంటి రంగాల్లో భారీగా పెట్టుబడులు వచ్చాయి. భారత్ ఫ్యూచర్ సిటీలో బ్రూక్‌ఫీల్డ్ యాక్సిస్ వెంచర్స్ కూటమి రూ. 75 వేల కోట్లతో గ్లోబల్ రీసెర్చ్ అండ్ డెవెలప్మెంట్, డీప్ టెక్ హబ్ ఏర్పాటుకు ముందుకు వచ్చింది. పునరుత్పాదక విద్యుత్తు, ఈవీ ఇన్ఫ్రా విస్తరణకు విన్ గ్రూప్ రూ. 27,000 కోట్ల పెట్టుబడులకు ఒప్పందం చేసుకుంది. SIDBI స్టార్టప్ రూ.1,000 కోట్లు పెట్టుబడులకు ముందుకు వచ్చింది.

## తెలంగాణ సీఎంవో, లోక్ భవన్‌లకు బాంబు బెదిరింపు




**దశ, హైదరబాద్:**తెలంగాణ రాష్ట్రంలో మరోసారి బాంబు బెదిరింపు కలకలం సృష్టించింది. ఈసారి ఏకంగా ముఖ్యమంత్రి కార్యాలయం (సీఎంవో), లోక్ భవన్ (రాజ్ భవన్) లను పేల్చడానికి కుట్ర జరుగుతోందని పేర్కొంటూ అగంతకుడు గవర్నర్ కార్యాలయానికి ఈమెయిల్ పంపాడు. 'వాసుకి ఖాన్' అనే పేరుతో వచ్చిన ఈ బెదిరింపు మెయిల్‌లో, వెంటనే వీఐపీలను, ప్రముఖులను ఆ భవనాల నుంచి ఖాళీ చేయించాలని బెదిరించినట్లు సమాచారం. ఈ మెయిల్ అందిన వెంటనే గవర్నర్ కార్యాలయం అప్రమత్తమైంది. గవర్నర్ కార్యాలయ సీఎస్ఓ శ్రీనివాస్ పంజాగుట్ట పోలీసులకు ఫిర్యాదు చేశారు. గవర్నర్ సిఎస్ఓ ఫిర్యాదు మేరకు పంజాగుట్ట పోలీసులు కేసు నమోదు చేసి దర్యాప్తు చేపట్టారు. ప్రస్తుతం పోలీసులు ఆ మెయిల్ ఎక్కడ నుంచి వచ్చింది, దాన్ని ఎవరు పంపారు అనే దానిపై క్షుణ్ణంగా దర్యాప్తు చేస్తున్నారు.

**అమెరికా నుంచి బెదిరింపులు**

ఈ బాంబు బెదిరింపు మెయిల్‌ను 'జాస్పర్ పకార్ట్' అనే వ్యక్తి (అమెరికా, న్యూయార్క్) పంపినట్టు అధికారులు గుర్తించారు. శంషాబాద్ ఎయిర్‌పోర్ట్ నుంచి అమెరికా వెళ్లే విమానాల్లో బాంబు అమర్చామని, ఆ విమానాలు టేకాఫ్ అయిన పది నిమిషాల్లో బాంబు పేలుతుందని అగంతకుడు బెదిరించాడు. ఈ పేలుడు జరగకూడదంటే ఒక మిలియన్ డాలర్లు (సుమారు రూ. 8.3 కోట్లు) ఇవ్వాలని బెదిరింపు మెయిల్‌లో డిమాండ్ చేశాడు.ఈ మెయిల్ అందిన వెంటనే ఎయిర్‌పోర్ట్ అధికారులు అప్రమత్తమయ్యారు. ఎయిర్‌పోర్ట్‌లోని అన్ని ప్రాంతాల్లో, ముఖ్యంగా అమెరికాకు వెళ్లాల్సిన విమానాల్లో భద్రతా తనిఖీలను ముమ్మరం చేశారు. ప్రస్తుతం భద్రతా సిబ్బంది, బాంబు స్క్వాడ్ బృందాలు విస్తృత తనిఖీలు

## కేసీఆర్ ఆరోగ్యంగా ఉన్నారు...

**ఎప్పుడు రావాలో అప్పుడు వస్తారు: హరీశ్ రావు.**

**దశ, హైదరాబాద్:**తెలంగాణ అస్తిత్వ పరిరక్షణ కోసం ప్రజలు మరో పోరాటానికి సిద్ధం కావాల్సిన సమయం వచ్చిందని మాజీ మంత్రి, బీఆర్ఎస్ నేత హరీశ్‌రావు పిలుపునిచ్చారు. మంగళవారం తెలంగాణ భవన్‌లో నిర్వహించిన 'విజయ దీక్షా దివస్' కార్యక్రమంలో ఆయన ప్రసంగిస్తూ, ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డిపై తీవ్ర స్థాయిలో విమర్శలు గుప్పించారు. రెండేళ్లుగా రేవంత్ రెడ్డి తెలంగాణ అస్తిత్వాన్ని దెబ్బతీస్తున్నారని హరీశ్‌రావు ఆరోపించారు. "తెలంగాణ ఉద్యమ ద్రోహుల చరిత్ర రాస్తే, అందులో రేవంత్ రెడ్డి పేరే రాయాల్సి వస్తుంది. రేవంత్ రెడ్డి అంటే ద్రోహి, వెన్నుపోటు. తెలంగాణ తల్లి విగ్రహాన్ని మార్చే హక్కు ఆయనకు లేదు" అని మండిపడ్డారు. కాళోజీ, దాశరథి, గద్దర్ అవార్డులను కాదని, రామోజీరావు కంటే గొప్ప అవార్డు లేదని రేవంత్ మాట్లాడటం రాష్ట్ర పురస్కారాలను అవమానించడమేనని అన్నారు.కేసీఆర్ త్యాగం వల్లే తెలంగాణ రాష్ట్రం సాకారమైందని హరీశ్‌రావు గుర్తుచేశారు. "కేసీఆర్ దీక్ష చేయకపోతే తెలంగాణ ప్రకటన వచ్చేది కాదు. పదవులను గడ్డిపోచలా వదిలేసిన వ్యక్తి కేసీఆర్. నిమ్స్‌లో ప్రాణాల మీదకు వచ్చినా దీక్ష విరమించలేదు. అలాంటి కేసీఆర్‌ను ప్రజల ఆశీర్వాదం కాపాడుతోంది. ఆయన ఆరోగ్యం బాగుంది. ఆయన ఎప్పుడు రావాలో అప్పుడే వస్తారు" అని తెలిపారు. ప్రజలకు పాలకుల మధ్య తేడా ఇప్పటికే అర్థమైందని, కేసీఆర్ మళ్లీ ముఖ్యమంత్రి కావాలని ప్రజలు ఎదురుచూస్తున్నారని హరీశ్‌రావు అన్నారు. కాంగ్రెస్ నాయకులు తెలంగాణ ఉద్యమ చరిత్రను వక్రీకరించే ప్రయత్నం చేస్తున్నారని విమర్శించారు. తెలంగాణను కాపాడుకోవడానికి అందరూ ఏకం కావాలని ఆయన పిలుపునిచ్చారు.



## బాసర ద్వాదశ జ్యోతిర్లింగ మందిరంలో ఘనంగా మాసోత్సవం

**దశ, బాసర:**

శ్రీ వాగ్దేవి సంస్కృత భారతి ఆధ్వర్యంలో చదువుల తల్లి బాసర మహా సరస్వతి దేవాలయం సమీపంలో గల శివయోగి నిర్మల అంబయ్య సిద్ధాంతి సిద్ధాశ్రమము( కోటి పార్థివ లింగస్థూప సహిత ద్వాదశ జ్యోతిర్లింగ మందిరము) మాసోత్సవమ మరియు ఆరుద్ర నక్షత్ర ప్రయుక్తముగా ప్రత్యేక పూజా కార్యక్రమములు ,హోమములు అన్నదానము ఘనంగా నిర్వహించారు.ముందుగా కలశస్థాపన, విఘ్నేశ్వర పూజ శ్రీ మహా గణపతికి ,శ్రీవల్లి దేవసేన సుబ్రహ్మణ్యేశ్వర స్వామి వారికి మరియు శ్రీ మేధా దక్షిణామూర్తి స్వామి వారికి మహా రుద్రాభిషేకం, భస్మార్చన ,గణపతి ,నవగ్రహ ,సరస్వతి ,మేధా దక్షిణామూర్తి ,రుద్రహోమములు , గోపూజ నిర్వహించారు .సాంస్కృతిక కార్యక్రమంలో భాగంగా హైదరాబాద్ వాస్తవ్యులు ఆదిశ్రీ కూచిపూడి అకాడమి వ్యవస్థాపక అధ్యక్షులు శ్రీమతి శ్రీవల్లి పారంకుశం మరియు శ్రీ మీనాక్షి ఇన్స్టిట్యూట్ ఆఫ్ కూచిపూడి వ్యవస్థాపక అధ్యక్షులు శ్రీ జి వి మోహనరావునాట్యాచార్యుల శిష్యులచే నృత్యకళార్చన నిర్వహించారు. మరియు నాట్య గురువులకు ఉత్తమ సాంస్కృతిక నాట్య సేవా పురస్కారము మరియు నాట్య కళాకారులకు ప్రశంసా పత్రాలు ఆశ్రమ వ్యవస్థాపక అధ్యక్షులు శివ శ్రీ నిర్మల అంబికానాధ శర్మ సంధ్య దంపతులు అందజేశారు. జిడిగె రాజేశం విమల దంపతులు అన్నదానం కార్యక్రమం చేశారు. ప్రముఖ వైశ్య ప్రముఖులు గాదె ప్రవీణ్, శ్రీదేవి ,నూకల గణేశ్ అన్నపూర్ణ , పల్లికొండ రాజేందర్ తుకారాం గందే వార్ , శక్కరి గోవర్ధన్ పద్మ ,దంపతులు కార్యక్రమంలో పాల్గొన్నారు..

## ఉప్పల్ స్టేడియం ను పరిశీలించిన మంత్రి వాకిటి శ్రీహరి



**దశ, హైదరాబాద్:**హైదరాబాద్ ఉప్పల్ రాజీవ్ గాంధీ ఇంటర్నేషనల్ క్రికెట్ స్టేడియంలో ఈ నెల 13న జరగనున్న మెస్సీతో ఫ్రెండ్లీ ఎగ్జిబిషన్ ఫుట్ బాల్ మ్యాచ్ నేపథ్యంలో ఉప్పల్ స్టేడియంలో ఏర్పాట్లను క్రీడాశాఖ మంత్రి వాకిటి శ్రీహరి, తెలంగాణ స్పోర్ట్స్ అథారిటీ చైర్మన్ శివసేనా రెడ్డి పరిశీలించారు. స్టేడియం మొత్తం తిరిగి పరిశీలించి మంత్రి అధికారులకు పలు సూచనలు చేసారు. ఈ కార్యక్రమంలో అడిషనల్ డీజీ చారుసిన్హా,జాయింట్ కమీషనర్ జోయేల్ డేవిస్ స్పోర్ట్స్ అధికారులు తదితరులు పాల్గొన్నారు.ఈ సందర్భంగా మంత్రి వాకాటి శ్రీహరి మాట్లాడుతూ ప్రపంచ ఫుట్బాల్ దిగ్గజ ఆటగాడు మేస్సి హైదరాబాద్ రావడం తెలంగాణ రాష్ట్రానికి గర్వకారణం. మెస్సి వచ్చిపోయిన తర్వాత తెలంగాణ రాష్ట్రంలోని క్రీడాకారుల ఆలోచన విధానం మారుతుందని అన్నారు.

Printed and Published by B. Kalpana on behalf of Kalpana Publications.
Printed & Published at Flat No. 101, Sri Heights Apartment, Shilpi Colony, Pasumamula Road, Pedda Amberpet, Rangareddy- 50105. Editor: B. KALPANA, RNI Reg No. TGTEL/25/A4195.